


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 22 జూన్ 2025


## రైతు భరోసా కింద. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో

# 2,53,020 మంది రైతుల ఖాతాల్లో రూ.201.00 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు, తద్వారా వారి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు

ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 12,000 పంట పెట్టుబడి సాయం (రెండు విడతల్లో) వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది దీన్ని రెండు విడతల్లో (వానా కాలం 6000,యాసంగి సీజన్లకు రూ. 6,000 చొప్పున) అందజేస్తారని. ఈ మొత్తం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారని చెప్పారు.. ఎన్ని ఎకరాల భూమి ఉంటే (సాగుకు యోగ్యమైనది), అన్ని ఎకరాలకు రైతు భరోసా అందిస్తున్నారు. రైతు భరోసా కింద. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో 2,53,020 మంది



రైతుల ఖాతాల్లో రూ.201.00 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది.

## పి ఓ ఎస్ యంత్రాల పంపిణీ

### : జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి... రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎరువుల అమ్మకం తప్పనిసరిగా ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే చేయాల్సి ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తెలిపారు. శనివారం మెదక్ రైతు వేదికలో 150 ఈ పాస్ మెషిన్లను ఎరువులు ఆగ్రో రైతులు డీలర్లకు వ్యవసాయ అధికారి వినయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

2017 నుండి యూరియా కాంప్లెక్స్ పొటాష్ వంటి ఎరువులను పి ఓ ఎస్ యంత్రం ద్వారా రైతుల యొక్క ఆధార్ కార్డు వివరాలను వేలిముద్రలను తీసుకొని ఎరువుల అమ్మకాలు చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో 2017 నుండి ఎరువుల డీలర్లు పి ఓ ఎస్ యంత్రాలను ఉపయోగించి ఎరువులు అమ్మకాలను జరుపుతున్నారు నూతన సాంకేతిక సాఫ్ట్వేర్ లో ఆధునీకరించి కొత్తగా వచ్చిన ఎల్ వన్ పిఓఎస్ మిషన్లను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నూతన ఆధునిక సాఫ్ట్వేర్ కలిగిన ఈపాస్ మెషిన్లను అందజేయాలని ఆదేశించిన మేరకు మెదక్ మరియు రామయంపేట డివిజన్ పరిధిలో గల 150 మంది ఎరువుల మరియు అగ్రో రైతు సేవ కేంద్రాల ప్రాథమిక సహకార సంఘం డీలర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కొత్తరకం మిషన్ల ద్వారా జూలై ఒకటో తారీకు నుండి అమ్మకాలు నిర్వహించాలని అదేవిధంగా ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం మాత్రమే ఎరువుల అమ్మకాలను జరపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయనిర్మల మరియు రామయంపేట ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ టెక్నికల్ ఏవో హర్ష, యాదగిరితో పాటుగా మండల వ్యవసాయ అధికారులు బాల్రెడ్డి నాగ మాధురి సోమలింగారెడ్డి హరి ప్రసాద్ శ్రీనివాస్ ఆయా మండలాల మండల వ్యవసాయ అధికారులు ఐపీఎల్ ఎరువుల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి గుండెకు యోగ ....

### ప్రతి ఇంటికి శాంతి




✦ సంపూర్ణ ఆరోగ్యానికి యోగ అవసరం
✦ యోగాసనాల్లో ప్రతిభ చూపిన యువతరం
✦ పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

మిగతా 5లో

## ప్రతి ఒక్కరూ దినచర్యలో యోగాను భాగంగా చేసుకోవాలి

### : పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్






మిగతా 4లో

## మురుగునీరు మడుగులో కాలనీ ప్రజలు – అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి



మిగతా 8లో

# యోగ తపస్సులో విద్యార్థుల విజయ గాథ

## - యోగాతో ఆకట్టుకున్న రెసోనెన్స్ విద్యార్థులు



పటాన్ చేరు మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెసోనెన్స్ ,పటాన్ చేరు గురుకుల క్యాంపస్లో విద్యార్థులు యోగ చేశారు.
ఇషా ఫౌండేషన్ కు చెందిన యోగ శిక్షకులు ,హర్షప్రియ, సాంకేతి దాత్ల, రవిచంద్ర నేతృత్వం వహించారు. శారీరక ,ఆసనాలు ,శ్వాస ప్రక్రియ, ద్వారా మానసిక ,ప్రశాంతత అంతర్గత బలాన్ని పెంపొందించే దిశగా మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రెస్సోనేన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ పని మోహన్ మాట్లాడుతూ... గురుకుల పాఠశాల స్థాయిలో పిల్లలు యోగను అభ్యసిస్తే మానసిక ఆరోగ్యం రెట్టింపు అవుతుందన్నారు. శరీరం శక్తివంతంగా ,మనసు శాంతియుతంగా, జీవితం ఆనందంగా ఉండాలంటే యోగ అవసరం అని ఆయన అన్నారు. దీనిని ఒక శక్తివంతమైన అలవాటుగా చేసుకోవాలన్నారు. నిత్యం యోగ ఆసనాలు చేస్తే మనం సంతోషంగా హెల్దిగా ఉంటామని ఆయన తెలిపారు.
యోగ కార్యక్రమంలో 1500 మందికి పైగా విద్యార్థులు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు అని అన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : మెడికవర్ హాస్పిటల్, చందానగర్ యూనిట్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సులు, స్టాఫ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో యోగా ఇన్‌స్ట్రక్టర్లు పలు ఆసనాలు మరియు ప్రాణాయామాలను చూపించి వాటి ప్రయోజనాలను, యోగా ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుందో, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాలు యోగా చేయాలి. ఇది మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. యోగా జీవ-నశైలిలో భాగం కావాలి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ చందానగర్ సెంటర్ హెడ్ మల్లేష్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం





రామచంద్రపురం మేజర్ న్యూస్ : 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ రోజు తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఉస్మాన్ నగర్ లోని కాఫీ సీక్రెట్స్ లో జరిగింది. దీనికి వివిధ గేటెడ్ కమ్యూనిటీ ల నుండి దాదాపు 300 మంది పాల్గొన్నారు. స్ఫూర్తి కుటుంబానికి చెందిన యోగా గురువుల ఆధ్వర్యం లో దాదాపు రెండు గంటల పాటు యోగాభ్యాసం చేశారు.
ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర గారి రమణ మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం వల్ల మానసికంగా మరియు శారీరకంగా ఆరోగ్యం గా ఉంటామని అన్నారు. అలాగే ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నందిని టిఫిన్స్ వారు అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ సంగారెడ్డి, తేన కార్యవర్గ సభ్యులు రవి రమణ, మదన్ మోహన్, రాంకుమార్, రవి కిరణ్ మరియు కాఫీ సీక్రెట్స్ అధినేత సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఉస్మాన్ నగర్ లోని కాఫీ సీక్రెట్స్ లో జరిగింది. దీనికి వివిధ గేటెడ్ కమ్యూనిటీ ల నుండి దాదాపు 300 మంది పాల్గొన్నారు. స్ఫూర్తి కుటుంబానికి చెందిన యోగా గురువుల ఆధ్వర్యం లో దాదాపు రెండు గంటల పాటు యోగాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర గారి రమణ మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం వల్ల మానసికంగా మరియు శారీరకంగా ఆరోగ్యం గా ఉ ంటామని అన్నారు. అలాగే ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నందిని టిఫిన్స్ వారు అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ సంగారెడ్డి, తేన కార్యవర్గ సభ్యులు రవి రమణ, మదన్ మోహన్, రాంకుమార్, రవి కిరణ్ మరియు కాఫీ సీక్రెట్స్ అధినేత సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## యోగాకు మించిన దివ్య ఔషధం మరొకటి లేదు

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : మేదోశక్తి, ఆత్మ శక్తుల కలయికతో శారీరక పటిష్టతకు యోగాకు మించిన దివ్య ఔషధం మరొకటి లేదని, వేద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పసల సంతోష్ అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో వేద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో యోగాసనాలు నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఫోను టీవీ లాంటి వ్యసనాలకు అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. యోగాభ్యాసం ద్వారా ఏకాగ్రత పెరిగి చదువులో రాణిస్తారని అన్నారు.ప్రతి విద్యార్థి యోగాను తన నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ పసల శోభారాణి మందల మహేష్ పిటి రవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఇప్పటివరకు 70 శాతం రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది : డీఎస్ఓ నిత్యానందం

### - రేషన్ షాపులను, గోదామును తనిఖీ చేసిన డిఎస్ఓ నిత్యానంద



నర్సాపూర్ మేజర్ న్యూస్ : ఇప్పటివరకు రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డు దారులకు 70 శాతం రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగిందని డీఎస్ఓ నిత్యానందం తెలిపారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని 32,12 నెంబర్ గల రేషన్ దుకాణాలను, ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదామును డీఎస్ఓ పి,నిత్యానంద అకస్మికంగా తనిఖీ చేశారు, సందర్భంగా రికార్డులను పరిశీలించి బియ్యం నిలువలను నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులకు100% బియ్యం పంపిణీ చేయాలని అందుకు అవసరమైన బియ్యంను గోదాంల నుంచి పంపిస్తామని అన్నారు, అదేవిధంగా ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదాములో బియ్యం నిలువలను రికార్డులను పరిశీలించారు, రేషన్ డీలర్లకు తప్పకుండా గోదాములో బియ్యం తూకం వేసిఇవ్వాలని ఆయన సూచించారు, మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడం వల్ల కొంచెం ఇబ్బంది అవుతుందని జిల్లాలో ఇప్పటివరకు 70 శాతం రేషన్ కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని 100% పంపిణీ చేస్తామన్నారు.... బీంచాలని రేషన్ డీలర్లకు సూచించారు, ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, గోదాం ఇన్చార్జ్ నయీముద్దీన్, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగ పాటలు పెట్టుకొని యోగా ఆసనాలు నిర్వహించారు. నర్సాపూర్ పట్టణంలో పలువురు యోగా దినోత్సవం సందర్భంగా యోగ ఆసనాలు చేసి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతిరోజు కొంత సమయం యోగా చేసినట్లయితే మానసిక ఉ ల్లాసం తో పాటు శారీరకంగా ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేయాలన్నారు.

## పాఠశాలలలో యోగా దినోత్సవం



రేగోడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన రేగోడు లో శనివారం ప్రాథమిక పాఠశాల ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్స్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఎంఈఓ గురునాథ్ మాట్లాడుతూ ఇప్పుడున్న జీవనశైలిలో ప్రతిరోజు యోగా కు కొంత సమయం కేటాయించాలని ఎంఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్, సంజీవ్ కుమార్ ,రమేష్ జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు






రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా గురువు ప్రవీణ్ ఆధ్వర్యంలో యోగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..యోగ యొక్క ప్రాముఖ్యతను వాసవీ విద్యార్థుల కు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో పొందే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం గురించి అవగాహన పెంచడం లక్ష్యం. "యోగం" అనే పదం సంస్కృత మూలం "యుజ్" నుండి వచ్చింది, దీని అర్థం "చేరడం," "కలయిక", లేదా "ఏకం చేయడం". మనస్సు – శరీరం, లేదా ఆలోచనలు – మానవులు – ప్రకృతి మధ్య సామ–రస్యాన్ని యోగా ప్రతిబింబిస్తుంది. యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదు. శ్వాస వ్యాయామాలు కూడా ఉంటాయి. ఇది ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించడానికి సహాయపడుతాయి విద్యార్థులకు యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్రెడ్డి వాసవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్,సుధాకర్ శ్రీనివాస్ , మౌనిక, శ్రీశైలం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి : సిడిపిఓ హేమా భార్గవి



నర్సాపూర్ సూర్య మెజర్ న్యూస్ : మత్తు పదార్థాలకు విద్యార్థు లు దూరంగా ఉండాలని సిడిపిఓ హేమ భార్గవి అన్నారు. శనివారం నషముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ పట్టణం లోని ఉన్నత పాఠశాలలో ఎంఈఓ తారా సింగ్ ఆధ్వర్యంలో పిల్లలకు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, చిన్నతనంలో ఆట పోటీలపై శ్రద్ధ వహించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి హాజరై మాట్లాడారు పిల్లలు చిన్న తనం నుంచి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడడం కోసం ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. పిల్లలు చదువుతోపాటు క్రీడలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# కేజీబీవీ నీ ఆకస్మిక తనిఖీ

**- ఏకరూప దుస్తుల పంపిణీలో ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం.**

**- స్పెషల్ ఆఫీసర్, ఇంచార్జి ప్రిన్సిపల్ కు షోకేస్ నోటీసు లు.**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ రోడ్ లో గల కేజీబీవీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఉదయం టిఫిన్ మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుంది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి కలెక్టర్





ఆదేశించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీలో జాప్యం జరగడం పట్ల కలెక్టర్ ఎంఈఓ శంకర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రంలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి కావాలని ఎంఈఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఊర్మిళ, స్పెషల్ ఆఫీసర్. లలిత,లకు షోకాసు నోటీసులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు : సీ.ఐ, వెంకటరాజా గౌడు

రామాయంపేట మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వేడుకల్లో ఆయుష్ యోగ శిక్షకులు మద్దెల భరత్ యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.ఐ వెంకట్ రాజా గౌడ్ మాట్లాడుతూ పతంజలి మహర్షి ప్రపంచానికి యోగాను పరిచయం చేశారన్నారు. ప్రతిరోజు కొంత సమయం కేటాయించి ఆసనాలు వేయడం ద్వారా మనిషి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అనంతరం స్థానిక బాలికల గురుకులంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ధ్యానం, యోగాసనాలు వేశారు.



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం మెహర్ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగిన యోగ డే ఉత్సవాల్లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లింబాద్రి, మండల వైద్యాధికారిణి హరిప్రియ,



ఎంఈఓ శ్రీనివాస్,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, లయన్స్ అధ్యక్షులు దేమే యాదగిరి,విజన్ సంస్థ ఈడీ వంగరి కైలాస్,బిజెపి నాయకులు శంకర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రామ్ రెడ్డి, పుట్టి శ్రీనివాస్,సుంకోజు దామోదర్,పి.రాములు, సభ్యులు మధునాల స్వామిగౌడ్,నవాత్ నవీన్, శంకర్,రాజశేఖర్ రెడ్డి,తదితరులు ఉన్నారు. కార్యక్రమాల అనంతరం యోగ గురువు మద్దెల భరత్ ను నిర్వాహకులు శాలువ, మెమెంటోలతో సన్మానించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**- ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థల అకాడమిక్ డీన్ వి.ప్రేమ్ కుమార్**



సంగారెడ్డి మేజర్ న్యూస్ .....అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థల అకాడమిక్ డీన్ వి.ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఇంటర్, డిగ్రీ విద్యార్థులు బీరంగూడ నుండి 2కే రన్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు యోగాసనాలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థల అకాడమిక్ డీన్ వి.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగ సాధన చేస్తే ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, యోగాసనాల వల్ల మంచి ఆరోగ్యవంతులు అవుతారని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఫిజికల్ డైరెక్టర్ డి రమేష్, బీరంగూడ ప్రిన్సిపల్ జె.తులసి, వైస్ ప్రిన్సిపల్ పవన్ కుమార్ పటేల్ గూడ ప్రిన్సిపల్ పి దీపా, వైస్ ప్రిన్సిపల్ జె.వినోద్ కుమార్ ఇష్టా ఐఏఎస్ అకాడమీ పటాన్ చెరు బ్రాంచ్ హెడ్ మాధవి తోపాటు మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండల పరిధిలోని నందగోకుల్ నస్కల్ గ్రామాలకు చెందిన స్వప్న అనారోగ్య కారణంతో స్వర్గస్తులైనారు. ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన ఇట్టి సమాచారాన్ని మోహన్ నాయక్ తెలియజేయగా శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5000 రూపాయలు 25 కేజీల బియ్యం అందజేశారు. అదేవిధంగా నస్కల్ గ్రామానికి చెందిన తంగలపల్లి( సాకలి) సత్యం అనారోగ్యం గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయంఅందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ పేదవాళ్లకు మీరు అందించే సహాయం చాలా గొప్పది ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు ఉండాలని దీవించారు. పెద్ద మనసు చేసుకొని మా ఊరికి వచ్చి పేదవాళ్లను ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు అన్నగారి సహాయ సహకారాలు ఇలాగే కొనసాగాలని ఇంకా ఎంతోమంది పేదవాళ్ళకు సహాయ సహకారాలు అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ఎంపీపీ సిద్ధరాములు, ఎల్ల%శీ% యాదవ్, దుబాసి సంజీవ్, సాకలి శ్రీనివాస్, రవి, శ్రీనివాస్, కుమార్, భూపతి రెడ్డి, రమేష్, పాపా గౌడ్, సతీష్, చరణ్, పోచయ్య గ్రామస్తులు మహిళలు లీలా గ్రూపు సభ్యులు రాజుగారు బాబు సురేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దినచర్యలో యోగాను భాగంగా చేసుకోవాలి

## : పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కళాశాలలో 11 వ ,అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు చేశారు.యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు,విద్యార్థులు యోగాను నిత్య జీవితంలో అనుసరించేందుకు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ. ..యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పర్చు కోవచ్చున్నారు .ప్రతి ఒక్కరూ దినచర్యలో యోగాను అలవాటుగా చేసుకోవాలి అని ఆకాంక్షించారు.యోగ అభ్యాసం ద్వారా విద్యార్థులు శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా, మానసికంగా స్థిరతను పొందేలా చేయవచ్చును.అలాగే, చదువుపై దృష్టిని కేంద్రీకరించే సామర్థ్యం పెరుగుతుంది.యోగ అభ్యాసం విద్యార్థుల్లో ఒత్తిడి నివారణకు, ఏకాగ్రత పెంపుదలకు దోహదం చేస్తుంది.నిత్య జీవితంలో యోగా భాగం అయితే, విద్యార్థులు అభ్యాసం, అభివృద్ధిలో ముందంజలో ఉంటారన్నారు.యోగ సాధన ద్వారా విద్యార్థులు మెరుగైన ఆరోగ్యం, చురుకుదనం సాధించగలుగుతారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి గాయత్రి దేవి, మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యుఓ)



లలిత కుమారి, యువజన సేవల శాఖ అధికారి ఖాసీం బెగ్, ఆయుష్ శాఖ అధికారులు, పలు ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు,కళాశాల అధ్యాపకులు, ఎన్సిసి విద్యార్థులు, విద్యార్థి, విద్యార్థినులు సిబ్బంది, స్థానిక పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పేరుతో అభివృద్ధిని అడ్డుకుంటున్న కొత్త ప్రభాకర్ రెడ్డి

**- హరీష్ రావు కుట్రలో భాగమే కొత్త ప్రభాకర్ రెడ్డి డ్రామాలు - బిఆర్ఎస్ 10 సంవత్సరాలలో దుబ్బాక నియోజకవర్గానికి ఇచ్చిన ఇండ్లపై వాటి నాణ్యత పై చర్చకు సిద్ధమా - కొత్త ప్రభాకర్ రెడ్డి తేదీని ప్రకటించాలి :దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిని నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రోటోకాల్ అనే పేరుతో కావాలనే అడ్డుకుంటున్నారని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆరోపించారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ గత శుక్రవారం రోజున జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి సర్టిఫికెట్లు పంపిణీ అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయ లబ్ధి కోసమే కొత్త ప్రభాకర్ రెడ్డి అడ్డుకుంటున్నారని విమర్శించారు.కొత్త ప్రభాకర్ రెడ్డి చేస్తున్న ఈ డ్రామాలు అన్నీ మాజీ మంత్రి హరీష్ రావు పన్నిన కుట్రలో భాగమని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేటలో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకుంటున్నా హరీష్ రావు దుబ్బాకలో మాత్రం కొత్త ప్రభాకర్ రెడ్డితో ప్రోటోకాల్ పేరుతో డ్రామాలు చేయిస్తున్నారని ఆరోపించారు. దుబ్బాక నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పాతూరి వెంకటస్వామి గౌడ్ తెలిపారు.గత 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం దుబ్బాక నియోజకవర్గానికి ఎన్ని ఇళ్లు మంజూరు చేసిందో వాటి నాణ్యత పై సూటిగా సమాధానం చెప్పాలని సవాలు విసిరారు. దీనిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని తేదీని ప్రకటించాలని కొత్త ప్రభాకర్ రెడ్డిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కేసారి 3500 ఇండ్లను మంజూరు చేసింది. అది దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి పట్ల మా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని చెప్పారు.దుబ్బాక అభివృద్ధి కోసం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అంకిత భావంతో పనిచేస్తున్నారని ప్రజల అభ్యున్నతే తమ ముఖ్య లక్ష్యమని పాతూరి వెంకటస్వామి గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూడా వెల్లి దేవస్థానం డైరెక్టర్ వెలుపుల యాదగిరి ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి గోపరి లక్ష్మీ రమేష్ బొమ్మరపు సుకన్య ఎల్లం మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మెదినిపుర్లో కనువిప్పు కార్యక్రమం




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల పరిధిలోని మెదినిపుర్ గ్రామంలో పోలీసుల కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్ఐ.శ్రీనివాస్ పలు అంశాలపై గ్రామస్తులకు,యువతి యువకులకు అవగాహన కల్పించారు.గత కొన్ని నెలలుగా సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటలకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని,మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని,తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు మరియు ఇతర వాహనాలలో ప్రయాణిస్తున్న వారు కచ్చితంగా సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.మూఢనమ్మకాలు, చేతబడులు,మత్తు పదార్థాలు, సామాజిక రుగ్మతలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కి ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని గ్రామస్తులు,వ్యాపారస్తులు, మరియు ప్రజా ప్రతినిధులు సహాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అంతకుముందు కళాబృందం ఆధ్వర్యంలో వివిధ పాటలు, నాటకాల రూపంలో సమాజంలో జరిగే వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు బాలు రాజు తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ప్రసాద్ శ్యాంసుందర్ కనకయ్య బిక్షపతి పాల్గొన్నారు.

# సంగారెడ్డి సెంట్రల్ జైలును జిల్లా జడ్జీ ఆకస్మిక తనిఖీ

**- ఖైదీల సంక్షేమంపై సమగ్ర సమీక్ష - సదుపాయాలపై ఆదేశాలు జారీ**




కంది మేజర్ న్యూస్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ & జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీ చంద్ర శనివారం సంగారెడ్డి జిల్లా కంది లోని సెంట్రల్ జైలు పై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

ఈ తనిఖీలో భాగంగా జడ్జి జైలులోని బెరక్లు, గదులు, వంటగది, బాత్రూంలు సహా మొత్తం జైలు ప్రాంగణాన్ని విస్తృతంగా పరిశీలించారు. ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న సదుపాయాలపై ఫీడ్బ్యాక్ తీసుకున్నారు. జైలు సూపరింటెండెంట్ కాలా సాగర్కు ఖైదీలకు అవసరమైన వసతులు, సౌకర్యాలు మరింత మెరుగ్గా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఖైదీలకు సమయానికి బెయిల్స్, ములాఖత్ లభ్యమవుతున్నాయా? అనే అంశాలపై సమాచారం తీసుకున్న జిల్లా జడ్జీ, అవసరమైన వారికి ఉచిత న్యాయవాది నియమించి, న్యాయ సేవలు అందుబాటులో ఉంచుతామని ఖైదీలకు తెలియజేశారు.

ఈ సందర్భంగా జడ్జి ఖైదీలకు అందుతున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతపై సమీక్షించారు. వంటకు ఉపయోగించే కూరగాయలు, బియ్యం నిల్వలు, స్టోర్రూమ్ను తనిఖీ చేశారు. జైలు లో ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ను కూడా పరిశీలించి, అందుబాటులో ఉన్న వనరులను సమీక్షించారు.

ఈ తనిఖీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య, జైలు సూపరింటెండెంట్ కాలా సాగర్, ఇతర జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి

## -ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



బెజ్జంకి,మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.శనివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం,గాగీల్లాపూర్ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ భవనం,వడ్లూర్ గ్రామంలో అంగన్వాడీ భవనంతో పాటు మండల కేంద్రంలో ఆదర్శ విద్యాలయంలో సైన్స్ ల్యాబ్ భవనం,కేజీబీవీ పాఠశాలలో అదనపు తరగతి గదులను స్థానిక నాయకులతో కలిసి అయన ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.విద్యావ్యవస్థలో సమూల మార్పులతో పాటు గ్రామాల్లో అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారించి గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామన్నారు.ఎమ్మార్వో చంద్రశేఖర్,ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీసరత్నాకర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,ఆయా విద్యాలయాల ప్రధానోపాధ్యాయులు,బోధన సిబ్బంది,నాయకులు పులి సంతోష్,రావుల నర్సయ్య,చెప్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గుండెకు యోగ .....ప్రతి ఇంటికి శాంతి

**✦ సంపూర్ణ ఆరోగ్యానికి యోగ అవసరం ✦ యోగాసనాల్లో ప్రతిభ చూపిన యువతరం**
**✦ పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**










పటాన్ చేరు మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పటాన్ చెరువు పట్టణంలోని మైత్రి మైదానంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో యోగ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం 6:30 నుండి 9 గంటల వరకు పతాంజలి యోగ సమితి, శిక్షకుల సౌజన్యంతో రెండున్నర గంటల పాటు వివిధ రకాల యోగ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.... అంతర్జాతీయ యోగా దినోత్సవం ,పట్టణంలోని మైత్రి గ్రౌండ్ లో నిర్వహించడం జరిగిందని అన్నారు.

యోగ మన శరీరానికి, మనసుకి ,సమతుల్యతను తీసుకువస్తుంది అని అన్నారు. మనం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండే మార్గం యోగ అని అన్నారు. శరీరం శక్తివంతంగా, మనసు శాంతియుతంగా, జీవితం ఆనందంగా ఉండాలి అంటే యోగ అవసరం, అని ఆయన అందరికీ తెలియజేశారు.

ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటాం అని తెలిపారు.

వ్యాయామం చేయటం వల్ల రక్తపోటు మరియు మధుమేహం నియంత్రణలోకి వస్తాయని ఆయన తెలిపారు.

ఒత్తిడిని తగ్గించి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ప్రభాకర్, భారత్ స్వభిమాన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, యోగ గురువు శివకుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు



పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగ చేయడం వల్ల ఆరోగ్యం

**✦ 6 సార్లు యోగా నేషన్ చాంపియన్ షిప్‌లో పాల్గొన్న బిందు ✦ భారతదేశంలో యోగాకు ప్రాముఖ్యత**



సంగారెడ్డి మేజర్ న్యూస్....జూబ్లీహిల్స్ పరిధిలోని సాగర్ సిమెంట్స్ కార్పోరేట్ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు యోగాసనాలు వేసి ఉత్సాహంగా గడిపారు. యోగా శిక్షకురాలు విష్ణుప్రియ నేతృత్వంలో పలువురు ఉద్యోగులు యోగా చేస్తూ ఎంతో ఉల్లాసంగా కనిపించారు. దాదాపు 80 మంది ఈ యోగా దినోవత్సంలో పాల్గొని యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ, యోగా వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు తెలియజేశారు.ఆకర్షణీయంగా బిందు యోగాసనాలుః 6 సార్లు యోగా నేషన్ చాంపియన్ షిప్‌లో పాల్గొన్న బిందు సాగర్ సిమెంట్స్ కార్పోరేట్ ఆఫీస్‌లో జరిగిన యోగా దినోత్సవంలో తనదైన శైలిలో యోగా విన్యాసాలు ప్రదర్శించి, అందరిని ఆకట్టుకున్నారు. ఎంతో క్లిష్టమైన యోగా విన్యాసాలను సైతం బిందు అలవోకగా ప్రదర్శించి అబ్బురపరిచి, ఈ కార్యక్రమానికి హైలెట్‌గా నిలిచారు...




ప్రపంచానికి విశ్వగురువు భారత్ – హెచ్.ఆర్ నర్సింగరావు సాగర్ సిమెంట్స్‌లో జరిగిన యోగా దినోత్సవంలో ఆ సంస్థ సీనియర్ మేనేజర్ మరియు హెచ్.ఆర్ నర్సింగరావుతోపాటూ సీనియర్ జనరల్ మేనేజర్ మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రపంచానికి విజ్ఞానం పంచింది భారతీయం–ంలేనని, ఎంతో మంది రుషులు, యోగులు, మహనీయులు భావితరాల బంగారు భవిష్యత్తు కోసం అనేక శాస్త్రాలను మనకు అందించారని అన్నారు. విశ్వగురువుగా ఉన్న భారత్‌లో యోగాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, దీనిని విదేశీయులు సైతం గుర్తించి, యోగా పట్ల మక్కువ పెంచుకుంటున్నారని తెలిపారు. యోగా వల్ల మానసిక ఒత్తిడి తగ్గడంతోపాటూ, శరీర ఆరోగ్యం కూడా సురక్షితంగా ఉంటుందని తెలిపారు. నేటి ఆధునిక యుగంతో ఎంతో మంది మానసిక ఒత్తిడికి గురై ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని, అటువంటి వారికి యోగా ఓ వరమని తెలిపారు. నిత్యం యోగాను అభ్యసించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని, మన పూర్వీకులు ఆయుర్వేదం, యోగాను సాధన చేసి 200ఏళ్లు కూడా జీవించారని గుర్తు చేశారు. యోగా ప్రాముఖ్యతను భావితరాలకు అందించాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ నిత్యం యోగాను సాధన చేయాలని తెలిపారు. మనం భక్తిభావంతో చేసే సూర్య నమస్కారాలు కూడా యోగాలో ఓ భాగమని వారు వెల్లడించారు. చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా యోగాఃసాగర్ సిమెంట్స్ కార్పోరేటర్ ఆఫీస్‌లో జరిగిన యోగా దినోత్సవంలో చిరు ఉద్యోగుల నుంచి సీనియర్ల వరకు అందరూ కలసి యోగ విన్యాసాలు చేశారు. ట్రైనర్ విష్ణు ప్రియ నేతృత్వంలో అందరూ కలసి యోగాను అభ్యసించి, యోగలోని గొప్పతనాన్ని ఆకళింపు చేసుకున్నారు. ఈ యోగా దినోత్సవంలో సాగర్ సిమెంట్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి కోతల రేవంత్ రెడ్డి

## : మాజీ మంత్రి హరీష్ రావు

**– మహా ధర్నా కార్యక్రమానికి హాజరైన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, రైతులు**



జిన్నారం మేజర్ న్యూస్:సీఎం రేవంత్ రెడ్డి ఎనుముల రేవంత్ రెడ్డి కాదని కోతల రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు శనివారం జిన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రైతుల మహాధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ తో పాటు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చిందన్నారు. రైతులకు మహిళలకు, కౌలు రైతులకు, యువకులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని రైతులందరికీ కాకుండా కొందరికి మాత్రమే రైతు భరోసా ఇచ్చి మిగిలిన రైతులను మోసం చేసిందన్నారు. రైతుల సంక్షేమం కోసం పోరాడిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అన్నారు. గత టిఆర్ఎస్ హయాంలో సీఎం కేసీఆర్ రైతులు నాట్లు నాటగానే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసిన సంగతి గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని రైతులను వంచించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పాలన్నారు. రింగ్ రోడ్డు సరిహద్దులోని నాలుగు మండలాల రైతులకు కాంగ్రెస్ మొండి చేయి ఇచ్చిందన్నారు. రైతులను నమ్మించి వంచించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. సీఎం పచ్చి అబద్ధాల కోరని ఎద్దేవా చేశారు. ఇలా మాట్లాడితే కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. రైతులను ఓట్లుగానే చూస్తూ రైతు భరోసా నిధులను ఎన్నికల ముందు విడుదల చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని రైతులను, ప్రజలను కోరారు. రైతు భరోసా నిధులు విడుదల చేయకుంటే రింగురోడ్డు మండలాలలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తామన్నారు, లేనిపక్షంలో కలెక్టరేట్ ను ముట్టడించి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మణిక్ రావు, చింతా ప్రభాకర్, పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, నాయకులు కోలన్ బాల్ రెడ్డి, సోమిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, టిఆర్ఎస్ జన్నారం మండల అధ్యక్షుడు నాయకోటి రాజేష్, భీమ్ రావు, మాజీ కౌన్సిలర్లు, వి.వేణు పాల్ రెడ్డి, బి.సంధ్య జైపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వీర్ ప్లాస్టిక్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

## - తప్పిన ప్రాణాపాయం



జిన్నారం మేజర్ న్యూస్:ఐడిఏ బొల్లారం మున్సిపల్ పారిశ్రామికవాడలో శుక్రవారం రాత్రి 11:30 కి వీర్ ప్లాస్టిక్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.ప్రమాదంలో పరిశ్రమలోని సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో పరిశ్రమలో కార్మికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే అప్రమత్తమైన పరిశ్రమ యాజమాన్యం పోలీసులు ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు. కాగా ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ఫిషరీస్ చైర్మన్ లను కలిసిన నాయకులు



రామాయంపేట మేజర్ న్యూస్ : ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజు,ను అలాగే ఫిషరీస్ కోఆప్షన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను శనివారం నిజాంపేట మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల గురించి వివరించామన్నారు. వెంకటాపూర్ (కె) గ్రామంలో పాత సొసైటీ పునరుద్ధరించాలని కోరగా త్వరలోనే సమస్యను పరిష్కరించి కొత్త సభ్యులకు అవకాశం కల్పించేలా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాకర్ ఆకుల మహేందర్, జగన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వకాలం మహర్షులు ఋషులు యోగను ధ్యానించే వారిని యోగా చేయడం వల్ల ఆరోగ్యపరమైన ఎన్నో లాభాలు కలుగుతాయన్నారు. దేశవ్యాప్తంగా యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం గొప్ప విషయం మండల ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ సభ్యులు జిపి స్వామి, గుడ్ల శ్రీకాంత్, తిరుపతి గౌడ్, చంద్రశేఖర్, సిద్ధరాంరెడ్డి, చీకోటి వెంకటేశం, నాయిని వెంకటేశం,భూపతి,వినయ్ గౌడ్,నరేష్ మహంకాళి,పంజా శ్రీనివాస్,నగేష్,సుధాకర్, శివకుమార్, రమేష్,శ్రీనివాస్ గౌడ్,చంద్రకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణానికై ముగ్గు పోయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మండలానికి సంబంధించి 293 మంజూరు కాగా గ్రామంలో 28 ఇండ్లు కావడంతో భూమి పూజ చేపట్టామన్నారు. నిరుపేదలకు ఇళ్లకు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు లకు నిజాంపేట మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సావిత్రి,మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నీలం బాబు,కృష్ణారెడ్డి,రవి,కుమార్ లక్ష్మణ్, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



కొల్చారం మేజర్ న్యూస్... మెదక్ జిల్లా కొల్చారం మండల వరిగుంతం గ్రామానికి చెందిన నాగభూషణం తండ్రి నారాయణ వయసు 36 సంవత్సరాలు కులం పద్మశాలి తేదీ 12 .06.2025 నాడు మధ్యాహ్నం 12 గంటల 40 నిమిషాలకు తన టీవీఎస్ ఎక్సెల్ నెంబర్ TS 35 B 748 గలదానిపై మెదక్ వైపు నుండి హైదరాబాద్ వైపుకు వస్తుండగా మార్గమధ్యలో అప్పాజీపల్లి గ్రామ శివారులో NH 765 Dరోడ్డుపై ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ డి కోటగా తలపై కుడి వైపున గాయాలు కావడంతో . వెంటనే చికిత్స నిమిత్తము మెదక్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలించారు ప్రథమ చికిత్స అనంతరము డాక్టర్ సలహా మేరకు అదే రోజు మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ప్రభుత్వాసుపత్రి నందు అడ్మిషన్ చేయగా చికిత్స పొందుతూ శనివారం తేదీ 21.06.2025 నాడు ఉదయం తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో మరణించినాడు అని మృతుడి భార్యకు ఓనమాల కృష్ణవేణి ఫిర్యాదు ఇవ్వగా కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# పరేక్ ప్లాస్ట్ పరిశ్రమ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం

**- కార్మిక శాఖ అధికారుల సమక్షంలో కుదిరిన వేతన ఒప్పందం**

**- పరిశ్రమ యూనియన్ గౌరవ అధ్యక్షులు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్చెరు పరిధిలోని పరేక్ ప్లాస్ట్ పరిశ్రమ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేయడం జరిగిందని పరేక్ ప్లాస్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సంగారెడ్డి లోని కార్మిక శాఖ కార్యాలయంలో డీసీఎల్ రవీందర్ రెడ్డి సమక్షంలో పరిశ్రమ యాజమాన్యం తరపున సమీర్ కులకర్ణి, కార్మిక సంఘం తరపున యూనియన్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ల మధ్య వేతన ఒప్పందంపై చర్చలు జరిగాయని తెలిపారు. మెరుగైన వేతన ఒప్పందం అందిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. వేతన ఒప్పందంలో ప్రధానంగా.. రాబోయే మూడు సంవత్సరాలకు గాను ప్రస్తుతం అందుకుంటున్నా వేతనానికి అదనంగా ప్రతి కార్మికుడు రాబోయే మూడు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 4000 రూపాయల చొప్పున మొత్తం 12,000 వేల వేతనం జరిగిందని తెలిపారు. ప్రతి దసరా పండగకి 2500 రూపాయల యాన్యువల్ డే గిఫ్ట్ తో పాటు, బోనస్, ఇతర సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. తమ సంఘంపై కార్మికుల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వేతన ఒప్పందం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



రాబోయే రోజుల్లోనూ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. మెరుగైన వేతన ఒప్పందం చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ ను.. పరిశ్రమ కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం ప్రతినిధులు సతీష్, బాల రాజు, రాజు, మంగ రావు, వినోద్, సత్యనారాయణ, శ్రీకాంత్, బాల్ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## : మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రైతులందరికీ రైతు భరోసా నిధులను రైతు తమ తమ బ్యాంకు ఖాతాలో జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని కొనియాడారు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ న్యాయం జరుగుతుందని రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రాజు చేయడమే లక్ష్యం లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు రైతులకు ఎకరాల భూములకు సంబంధం లేకుండా ప్రతి రైతుకు రైతు భరోసా నిధులను జమ చేస్తున్న ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు రాయికోడ్ మండలంలోని పత్తి రైతులకు బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేసి రైతులకు సాగుకు అండగా నిలిచిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# నేడు విద్యుత్ 10 గంటల నుండి మధ్యానం 1 గంట వరకు అంతరయం

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం పరది లోని కట్రాయల్ పర్వతాపూర్ దంతెపల్లి గ్రామాలకు 22.06.2025 నాడు 33/11 KV కట్రాయల్ ఎస్ఎస్ పరిధిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ కి సంబంధించిన మెయింటెనెన్స్ మరియు లైన్ వర్క్స్ జరుగును. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఈ సబ్స్టేషన్ పరిధి లోని , , ఎస్ఎస్ పరిధిలోని ఇండస్ట్రియల్ వినియోగదారులకు విద్యుత్తులో అంతరాయం ఉంటుంది ప్రజలు టీజీ ఎస్పీడీసీఎల్ డిపార్ట్మెంట్ కి సహకరించగలరనిఏ డిఅదయ్య ఏఈ తిరుపతి రెడ్డి తెలిపారు.

# యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి

**- చింతమడకలో ఘనంగా యోగా డే వేడుకలు : ఎంఈఓ కొత్త రాజిరెడ్డి**



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:యోగా ను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని రూరల్ ఎంఈఓ కొత్త రాజిరెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ డే ను పురస్కరించుకొని చింతమడక, పుల్లూరు జడ్పిహెచ్ఎస్ ల లో ఫిజికల్ డైరెక్టర్ కర్రోళ్ల వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా యోగ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంఈఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ తో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం శ్రీహరి,బాలరాజ్, అజీజ్, సత్తయ్య, రాందాస్, రాజు, రామ్ రెడ్డి, శ్రీహరి, శ్రీనివాస్ రెడ్డి, మనిషా, శ్రీశైలం, కృష్ణమని, రేణుక పోచయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గృహిణి ఆత్మహత్య



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో కుటుంబ కలహాలతో ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. సిఐ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గడ్డపోతారంలో బీహార్ రాష్ట్రానికి చెందిన సద్దాం అన్సారి భార్య అమాన్ కాతున్ (23) ఒక కూతురు, ఇద్దరు కుమారులు తో జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం భార్య అమన్ ఖాతూమ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ కలహాల కారణంగానే ఆత్మహత్యకు పాల్పడిందా మరి ఏమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు



సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి పి. ప్రావీణ్యను జిల్లా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుస్తకాలను అందజేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గాల పరిస్థితులు, ప్రజల అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యేలు కలెక్టర్‌తో చర్చించారు.
ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, కసాల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి సంజీవిని లాంటిది యోగ

**- ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని**

**- మొక్కలు నాటిన ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు**

కొండాపూర్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామ శివారులోని పల్లె ప్రగతి వనం వద్ద అమృత్ సరోవర మొక్కను ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు





నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి ఆరోగ్యంగా ఉండేందుకు యోగ ఎంతో దోహదపడుతుందని ప్రతి ఒక్కరూ ప్రత్యేక సమయాన్ని కేటాయించుకుని ప్రతిరోజు యోగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరసమ్మ. ఉపాధి హామీ ఏపీవో వీరప్ప. టి ఏ శ్రీనివాస్. గ్రామపంచాయతీ. ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు యోగాలో పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమం

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ గారి వర్ధంతి సందర్భంగా, పటాన్చెరు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు మరియు కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి గారు , ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ స్మరించుకుని ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో దేవేందర్ చారి, జగన్మోహన్ చారి, మధుసూదన్ రావు,నరసింహా చారి, రాజ్ కుమార్ చారి, ప్రభాకర్ చారి, జయదాస్,నవీన్ చారి, గిరి చారి, నారాయణ చారి,బ్రహ్మాచారి, వీరబాబు,శ్రవణ్, బిక్షపతి చారి, కల్లురామ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి -నూతన అధ్యక్షుడు రంగ సురేష్ గుప్తా



అందోల్ మేజర్ న్యూస్: ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జోగిపేట్ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు గుప్తా అన్నారు. శనివారం జోగిపేటలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రంగ సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జగ్గుబిట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా నిర్మించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. సంఘం తరపున పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, కమిటీ సహకారంతో రాబోవు రోజులు మరిన్ని పెంచి, జిల్లాలోనే సంఘానికి మంచి పేరు తీసుకొస్తామన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ సహకారంతో శ్రీ వాసవి కళ్యాణ మండపాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాసవి కళ్యాణ మండపం ముందున్న డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారడంతో నూతన డ్రైనేజీ నిర్మాణాన్ని ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం తమ తమ అభిప్రాయాలను కూడా తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జోగుపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్ తో మాజీ కౌన్సిలర్ పి రేఖ ప్రవీణ్ కుమార్, లయన్స్ క్లబ్ డిస్టిక్ కమిటీ సభ్యుడు ఏ. రాంబాబు, 13వ వార్డు వెల్ఫేర్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం. రాజు, సలహాదారులు అల్లే మహేష్, సోమేశ్వర్, కొషికే సత్యం, రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెంద్యాల రాములు, పోల రాఘు, రమేష్, కిషన్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

-నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం:

జోగిపేట ఆర్యవైశ్య సంఘానికి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షుడిగా రంగ సురేష్ గుప్తా, ఉపాధ్యక్షులుగా రంగ హరిప్రసాద్, చికోటి శంకర్, కొత్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మాదిరే మురళి, వరప్రసాద్, కోశాధికారిగా గజ వాడ రాజు, జాయింట్ సెక్రటరీలుగా కోట నరేష్, బిపేట.సంపత్ కుమార్, బిల్ల కంటి ధర్మరాజుల చేత జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు జూకంటి లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను పలువురు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## బతుకమ్మ చెరువు వద్ద యోగా దినోత్సవం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల పరిధిలోని రాయవరం గ్రామంలోని బతుకమ్మ చెరువు వద్ద అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించారు.అధికారులు ,ఉపాధి హామీలు , యోగాసనాలు వాటిపై అవగాహన కల్పించారు.బతుకమ్మ చెరువు కింద ఎంపికైంది కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఆంజనేయులు పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఏ పి ఓ పి ఏ, ఫీల్డ్ అసిస్టెంట్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టిపల్లి మండల కేంద్రంలో, అంతర్జాతీయ యోగా దినోత్సవం



వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్ : వట్పల్లి మండల కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, శనివారం, అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకున్నారు. యోగాసనాలు వేసినారు .పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ యోగ, ప్రాణాయామం, ధ్యానం ,చేయడం వలన ఆరోగ్యం. ప్రశాంతత, లభిస్తుందన్నారు .ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు .ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితో పాటు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ,యువకులు పాల్గొన్నారు.

## శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో యోగ డే...

**పాల్గొన్న నాయకులు**




జిన్నారం మేజర్ న్యూస్:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో యోగ డే నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగ డే సందర్భంగా పలు యోగాసనాలు వేసారు. పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో యోగా గురించి అవగాహన పెంచడానికి ,యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి యోగ ఉపయోగం పడుతుందని తెలిపారు.యోగా అంటే మనస్సు, శరీరం, ఆత్మను ఏకం చేయడం . ఇది ఒక పురాతన భారతీయ విభాగం,యోగా వశ్యత, బలాన్ని పెంచుతుందని, ఇది ఏకాగ్రత, స్వీయ నియంత్రణను మెరుగుపరుస్తుందని,రోజువారీ యోగా రోగనిరోధక శక్తి , శక్తిని పెంచుతుంది అన్నారు.ఉపాధ్యాయులు సింహాచలం, పాఠశాల సిబ్బంది,విద్యార్థులతో పాటు స్థానిక బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సరిత, ప్రధాన కార్యదర్శి అఖిల్, శ్రీకాంత్ చారి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు మండల ప్రధాన కార్యదర్శిగా సురేందర్



మునుపల్లి మేజర్ న్యూస్ : పీఆర్ టీయు ఉపాధ్యాయ సంఘం మునిపల్లి మండల శాఖలో గత కొంత కాలంగా ఖాళీగా ఉన్న మండల ప్రధాన కార్యదర్శి స్థానానికి గాను మండలంలోని బుదేరా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ ని ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా పీఆర్ టీయూ మునిపల్లి మండల అధ్యక్షుడు చంద్రమౌళి , మునిపల్లి మండల కార్యవర్గ సభ్యులు ప్యాట ఉమేష్, వీరన్న, శ్రీకాంత్, సిద్దేశ్వర్, శ్రీనివాసరెడ్డి, గుణాకర్, భాస్కరరెడ్డి, వీరయ్య, కిష్టయ్య, భానుప్రకాశ్, అంజనేయులు, వెంకటేశం, అనంతలక్ష్మి, జ్యోతి , కార్యవర్గ సభ్యులు , మండల ఉపాధ్యాయులు సురేందర్ కి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## యూనైటెడ్, ఎస్వీఆర్ స్కూల్ లో ఘనంగ యోగ దినోత్సవం




మునిపల్లి మేజర్ న్యూస్ :అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు మండలంలోని తాటిపల్లి యునైటెడ్ స్కూల్, బుదేరాలోని ఎస్ వి ఆర్ స్కూల్ లలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా చేయిస్తూ యోగా యొక్క ఉపయోగాలను స్కూల్ కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం, టీచర్లు విద్యార్థులకు వివరించారు.

# మురుగునీరు మడుగులో కాలనీ ప్రజలు – అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి



సంగారెడ్డి టౌన్ మేజర్ న్యూస్: వర్షాకాలం దరిచేరడంతో కాలనీల్లో మురుగునీటి సమస్యలు మరోసారి తెరపైకి వచ్చాయి. సంగారెడ్డి పట్టణంలోని సాయి కృషినగర్ వాసులు మురుగు కాలువల లేకపోవడంతో ఇళ్ల ముందు నిలిచిపోయే మురుగునీటితో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజూ ఇళ్ల ముందర నిలిచే మురుగునీటి కారణంగా దుర్గంధం వ్యాపించి, కాలనీలో వాసం ఉండలేని పరిస్థితి నెలకొంది. "ప్రతిసారీ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. కానీ వినిపించుకోవడంలేదు. చిన్నపిల్లలు బయట ఆడుకుంటే బురదలోనూ, మురుగులోనూ మునిగి వెళ్తున్నారు," అని ఒక స్థానిక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వర్షాలు మొదలయ్యాయి. ఈ పరిస్థితుల్లో మలేరియా, టైఫాయిడ్ లాంటి అంటువ్యాధులు చాపకింద నీరులా విస్తరించే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

కాలనీలో పాఠశాల పిల్లలు, వృద్ధులు ప్రతిరోజూ ఈ మురుగు నీటిలో నడవాల్సి రావడమే కాకుండా, పాములు, కీటకాలు కూడా సంచరించే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

"ఇదే పరిస్థితి కొనసాగితే పెద్ద ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తుంది," అంటూ కొంతమంది యువకులు హెచ్చరిస్తున్నారు.

కాలనీ ప్రజలు కోరుకుంటున్నది ఒక్కటే – వెంటనే మురుగునీటి సమస్యను పరిష్కరించి, శానిటేషన్ సిబ్బందిని నియమించి, కాలనీలో శుభ్రత కోసం చర్యలు తీసుకోవాలి. స్థానిక మున్సిపల్ అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్నకు సమాధానం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు

### యోగ ప్రధాన పాత్ర పోషిస్తుంది : రావు స్కూల్ సీఈవో నితిన్ రావు




కొండాపూర్ మేజర్ న్యూస్ :రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉత్సాహంగా, శ్రద్ధగా నిర్వహించబడింది. శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు యోగా ప్రాముఖ్యతను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి సుసంపన్నంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుపు దుస్తులు ధరించి పాఠశాల ప్రాంగణంలో శాంతియుత వాతావరణంలో యోగా సాధన ప్రారంభించారు. పాఠశాల యోగా గురువు నేతృత్వంలో విద్యార్థులు వివిధ ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు జోనల్ ఇంచార్జ్ నిఖిల్ రంగరాజు మాట్లాడుతూ యోగా అంటే కేవలం శరీర వ్యాయామం మాత్రమే కాదు, ఇది జీవనశైలి. ఇది మన మానసిక స్పష్టతను, భావోద్వేగ సమతుల్యతను, ఆధ్యాత్మిక ఎదుగుదల్ని పెంపొందిస్తుంది. రావుస్ ఇంటర్నేషనల్‌లో మేము సంపూర్ణ వ్యక్తిత్వాన్ని నిర్మించడంపై నమ్మకం ఉంచుతాం, అందులో యోగా ప్రధాన పాత్ర పోషిస్తుంది అని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో సర్వులు కలసి ధ్యానం చేసి, నిఖిల్ ప్రేరణాత్మక సందేశంతో ముగిసింది. ఆయన విద్యార్థులు రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని కోరారు.పాఠశాల యాజ మాన్యం యోగా గురువు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల చురుకైన పాల్గొనదలిని ప్రశంసించింది. ఆరోగ్యం, మనశ్శాంతి మరియు సాధనాపట్ల నిబద్ధతను మ–రోసారి ధృవీకరించింది. ఆరోగ్యకరమైన శరీరంలోనే, తెలివైన మనస్సు ఉంటుంది. రావోస్ ఇంటర్నేషనల్‌లో రెండింటినీ తీర్చిదిద్దుతా మనీ . నితిన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ కార్యక్రమాలు

### – నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి : గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం కౌడిపల్లి మండలం బీ.వెంకటపూర్, బుజరంపేట, ముట్రాజ్ పల్లి, రాజీపేట, వెంకట్రావుపేట, తునికి గ్రామాల్లో శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అధికారం చేపట్టిన కొద్దిరోజుల కాలంలోనే ప్రజల మన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుందన్నారు ఇచ్చిన మాట ప్రకారంగా అన్ని హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో గతంలో మాదిరిగా అవకతవకలు లేకుండా ఈ ప్రభుత్వంలో పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు ప్రభుత్వ ఆదేశానుసారంగా ఇళ్లలో నిర్మించుకోవాలన్నారు దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని సూచించారు వానాకాలం పంటలకు రైతు భరోసా రైతు ఖాతాలో జమవుతుందని అన్నారు పెట్టుబడి సాయంగా ఈ రుణం ఎంతగానో రైతులకు మేలు చేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడికలను సహకారం చేసే విధంగా గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు. మండలంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 3,57,000 రూపాయల చెక్కులను ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు రాజిరెడ్డి చెక్కులను అందజేశారు. సీఎం సహాయనిది పేదోడికి ఓవరం లాంటిదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కౌడిపల్లి మండలం తునికి గ్రామంలోని శ్రీ తునికి నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు రాజేష్ విగ్నేష్ ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అతిథులను శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు పటేల్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, తునికి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్ పాషా, ఆలయ కమిటీ డైరెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి ప్రభాకర్ చారి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ,వీర గౌడ్, కోర్ర శీను నాయక్, లింగం గౌడ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్,రామాంజనేయులు, మాజీ ఆత్మ కమిటీ సభ్యులు రాజు నాయకులు శ్రీనివాస్ గౌడ్, కిరణ్ గౌడ్ , సోఫీ,మహేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గృహాల సమాచారం భువన్ యాప్ లో నమోదు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో భువన్ యాప్ లో గృహాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేసే ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో ఆర్వో నర్సింలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వార్డు ఆఫీసర్లతో కలిసి పలు గృహాలను సందర్శించారు. వార్డ్ ఆఫీసర్లకు భువన్ యాప్ లో గృహాల కొలతలు భువన్ యాప్ లో ఎలా నమోదు చేయాలో వార్డు ఆఫీసర్లకు ఆర్ ఓ నర్సింలు శిక్షణ ఇచ్చారు. స్థానికుల సమాచారాన్ని తెలుసుకొని యాప్లో నమోదు చేశారు. ట్రేడ్ లైసెన్సులు, విద్యుత్ మీటర్, భవనం మెజర్మెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఇంటి వద్దకు వచ్చే అధికారులకు సిబ్బందికి సమగ్ర సమాచారాన్ని అందించాలని మున్సిపల్ అధికారులు కోరారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, స్థానికులు, పాల్గొన్నారు.

## పాపన్నపేట జూనియర్ కాలేజీలో యోగా దినోత్సవం



పాపన్నపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నారాయణ గుప్తా, యోగ శిక్షకుడు కృష్ణ హాజరై మాట్లాడారు. మనసును శరీరాన్ని ఏకం చేయడమే యోగా అన్నారు. నిత్యం యోగా చేయడం వలన ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప విజ్ఞానాల్లో యోగా ప్రత్యేకమైనది అన్నారు. అంతకుముందు యోగా శిక్షకులు కృష్ణ విద్యార్థుల చేత యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్మకన్న గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



కౌడిపల్లి మేజర్ న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలో శనివారం నాడు జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల ఆవరణలో సూర్య నమస్కారాలు మరియు యోగా ప్రతిజ్ఞ గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం చేసిన సూచనతో జూన్ 21ని 'అంతర్జాతీయ యోగా డే'గా ఐక్యరాజ్యసమితి 2015లో ప్రకటించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ అందించిన అద్భుతాలలో యోగా ఒకటని జూన్ 21 'అంతర్జాతీయ యోగా దినోత్సవం'. జరుపుకోడానికి ప్రియతమ ప్రధాని మోదీ గారే కారణం అని అన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం అందించే యోగా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందడం. దీని మూలాలన్నీ భారత్‌లోనే ఉండడం, వేదకాలం నుంచే మన భారతదేశంలో యోగా ఉండడం, ఈ రోజును పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా 190కి పైగా దేశాల్లో కోట్లాది మంది యోగాను అనుసరించడం గర్వకారణం అని రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, జెడ్ పి హెచ్ ఎస్ పి డి చంద్ర శేఖర్, హాస్టల్ వార్డెన్ జయరాజ్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, సబ్ హెల్త్ సెంటర్ డా.శివ, హోమియో పతి డాక్టర్ లు హైమావతి , ప్రేమ్ కుమార్ లు, హాస్టల్ సిబ్బంది మల్లేశం, కామాటి వినోద్, వాచ్మెన్ సాయి చందర్, గ్రామయువకులు జాజాల వినోద్, తుడుం సామెల్, మహేష్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా ఆసుపత్రి ప్రాంతంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మెదక్ మేజర్ న్యూస్....నేడు జిల్లా ఆసుపత్రి ప్రాంతంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం జిల్లా ఆసుపత్రిలో నిరంతర విద్యుత్తు సరఫరా చేసేందుకు చర్యలుమెదక్ విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్ బాబుజిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని జంబికుంటలో ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఇరవై నాలుగు గంటల పాటు విద్యుత్తు సరఫరా చేసేందుకు అవసరమైన పనులు చేసే నేపథ్యంలో ఆసుపత్రి పరిధిలోని జంబికుంట, ఇందిరాకాలనీ, ఇందిరాపురి కాలనీ, మిలటరీ కాలనీ ప్రాంతాల్లో నేపథ్యంలో ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం మెదక్ విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్‌బాబు, మెదక్ పట్టణ ఏఈ నవీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. .జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆసుపత్రికి నిరంతరాయంగా ఇరవై నాలుగు గంటల పాటు విద్యుత్తు అందించేందుకు అవసరమైన పనులు చేపడుతున్నందున అంతరాయం ఉంటుందని ఈ విషయంలో ఆయా ప్రాంతాల ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు, ఏఈ నవీన్ కోరారు.